బిజెపి-ఆర్ఎస్ఎస్‌లు ఎడ్యుకేషన్ మాఫియాను ప్రోత్సహించాయి : మల్లికార్జున ఖర్గే





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


బిఆర్ఎస్‌కు మరో షాక్





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 190 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 07 జూలై 2024









# తెలుగు రాష్ట్రాల్లో నవశకం

● ఉమ్మడి అజెండా దిశగా అడుగులు ● దీర్ఘకాలిక సమస్యలపై సుహృద్భావ చర్చలు ● విభజన అంశాలపై కీలక దశ ● పరస్పర సమన్వయంతో ముందుకు సాగుదాం అంటూ పిలుపు ● ఆస్తుల పంపకం, ఉద్యోగుల విభజన, కంపెనీల వ్యవహారాలు ● నాది జలాల వంటి సున్నితమైన అంశాలపై లోతుగా చర్చ ● పరస్పరం అభినందించుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● పెద్ద ఎత్తున పాల్గొన్న రెండు రాష్ట్రాల మంత్రులుద, అధికార గణం ● మరోసారి జరగనున్న చర్చ

**హైదరాబాద్,జులై06(పిసిడబ్ల్యు న్యూస్):**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ శనివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. విభజన చట్టంలోని వివాదాల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాభవన్ వేదికగా రేవంత్ రెడ్డి, చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో సుమారు పది అంశాలు చర్చించడం జరిగింది. తొమ్మిది, పదో షెడ్యూల్ లోని సంస్థల పంపిణీ సహా విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల విభజన వంటి చిక్కుముళ్లపై సమాలోచనలు జరిపారు.విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా, హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. రాష్ట్ర విభజన సమయం నుంచి రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై భేటీలో చర్చ కొనసాగింది. ముందుగా జూబ్లీ హిల్స్ నుంచి ప్రజాభవన్‌కు చేరుకున్న ఏపీ సీఎం చంద్ర బాబునాయుడుకు, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రజాభవన్‌లోకి చేరుకున్న చంద్రబాబును శాలువతో సత్కరించిన రేవంత్‌రెడ్డి, కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది.తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ఈ ఇద్దరు ముఖ్యనేతల మీటింగ్?కు వేదికైంది. ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణతో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.

### ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రత్యేకంగా భేటీ

ఈ సమావేశంలో తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్?బాబు తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రహదారులు భవనాలశాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్? పాల్గొన్నారు. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూశ్ కుమార్‌తో పాటు రెండు రాష్ట్రాల ప్రభుత్వ సీఎస్‌లు, నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పలువురు హాజర య్యారు. విభజన వివాదాలపై అధికారుల మధ్య సుమారు 30 సమావేశాలు జరిగితే, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రత్యేకంగా భేటీ కావడం మాత్రం ఇదే తొలిసారి. విభజన చట్టం 9, పదో షెడ్యూళ్లలోని సంస్థలు, ఆస్తులపైనే ముఖ్యమంత్రులు ప్రధానంగా చర్చించారు.

### ఎజెండాలోని అంశాలివే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ జరిగి దశాబ్ద కాలం గడిచింది. నాటి నుంచి కీలకాంశాలు ఎన్నో పెండింగ్‌లో ఉండిపోయాయి. అధికారుల స్థాయిలో కొన్నిసార్లు చర్చలు జరిగినా చాలా విషయాలు కొలిక్కి రాకుండా అలానే పెండింగ్?లో ఉన్నాయి. సీఎంల భేటీ సందర్భంగా ఉమ్మడిగా ఎజెండా అంశాలను ఖరారు చేశారు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, షెడ్యూలు10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొనని కంపెనీల ఆస్తుల పంపకాలు, ఏపీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, విద్యుత్తు బిల్లుల బకాయిలు వంటి అంశాలపై చర్చించారు. విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాల వివరాలపై కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది.

# 22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం



**న్యూఢిల్లీ, జులై06(పిసిడబ్ల్యు న్యూస్):** 18వ లోక్‌సభ కొలువుదీరిన విషయం తెలిసిందే. జూన్ 24వ తేదీన 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభం కాగా.. జూన్ 26న ఓం బిర్లా వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు.ఇక తొలి సమావేశాలు ముగియడంతో ఇప్పుడు కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు. ఆగస్టు 12 వరకూ ఈ సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు ప్రభుత్వం అప్పట్లో తెలిపింది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశ పెట్టనున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా రాజ్యసభ మాజీ సభ్యుడు కె.కేశవరావు నియామకం

**హైదరాబాద్,జులై06(పిసిడబ్ల్యు న్యూస్):**



తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ నాయకుడు కే.కేశవరావు నియాకం అయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇటీవలే బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరిన సీనియర్ నాయకుడు కె.కేశవరావుకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది.ఆయనకు కాంగ్రెస్ సర్కారు కేబినెట్ హోదాను కల్పించింది. ప్రజా సంబంధాల శాఖలో ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కాగా తెలంగాణ రాష్ట్రం రాక ముందు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్న కేకే రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యుడుగానే కాక పార్టీలో పలు కీలక పదవులు అనుభవించారు. కేసీఆర్ విధివిదానాలతో పొసగక ఆ పార్టీకి రాజీనామా చేసి.. ఇటీవలే ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తర్వాత తన రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు.

# అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత



**బాల్తాల్,జులై06(పిసిడబ్ల్యు న్యూస్):** వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు శనివారం ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. బాల్తాల్, పహల్గాం మార్గాల్లో గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో యాత్రికుల భద్రత నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్లు వివరించారు. ఇవాళ (శనివారం) భారీ వర్షాలు పడే అవకాశం లేదని, అయితే అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో అప్రమత్తతలో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అమర్‌నాథ్ ఆలయ గుహ, శేషనాగ్ శిఖరం వద్ద ఉష్ణోగ్రత గరిష్ఠంగా 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుందని, ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక రాగల 4 రోజులలో పెద్ద వర్షపాతం ఉండదని, అయితే ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది.

# ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక..




**న్యూఢిల్లీ, జులై06(పిసిడబ్ల్యు న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జూలై 10న ఉప ఎన్నికలు జరగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో పలువురు ఎమ్మెల్యేలు గెలుపొందగా, కొందరు ఎమ్మెల్యేల మరణంతో అసెంబ్లీ స్థానాలు ఖాళీ అయ్యాయి.దీంతో ఆయా స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఈసీ తెలిపింది.**రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాలు ఇలా...** పశ్చిమ బెంగాల్- 4.హిమాచల్- 3.ఉత్తరాఖండ్- 2.బీహార్- 1.తమిళనాడు- 1.పంజాబ్- 1.మధ్యప్రదేశ్- 1 స్థానాలకు పోలింగ్ జరగనుంది.ఈ స్థానాలకు ఉప ఎన్నికల జూన్ 14న నోటిఫికేషన్ విడుదలవ్వగా జూన్ 21న నామినేషన్‌కు ముగిసింది. జూన్ 24న పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ జూన్ 26న పూర్తయింది. అన్ని ప్రక్రియలు ముగిసిన తర్వాత జూలై 10న ఓటింగ్ నిర్వహించనున్నారు. వాటి ఫలితాలు ఈ నెల 13న వెల్లడికానున్నాయి.

## ఆషాడ మాస సంబరాల్లో పాల్గొన్న మగువ కిట్టి సభ్యులు



**కరీంనగర్, జులై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్లో ఆషాడమాసం సందర్భంగా మగువాకిట్టి ఆధ్వర్యంలో పార్కులో ఘనంగా గోరింటాకు సంబరాలు చేసుకోన్నారు, గోరింటాకు తెచ్చుకొని స్వయంగా నూరుకొని మహిళలు ఆనందంతో పెట్టుకొని సంబరాలు చేసుకొని అలాగే వర్షాకాలం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో కిట్టి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం కూడా జరిగిందనీ వనభోజనాలు వెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్టి నిర్వాహకురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, రాధా, శ్వేతా, లక్ష్మీ ,ఉష ,సంధ్యా, సాహితీ ,శాలిని ,లావణ్య, సంగీత, ప్రవళిక, చెట్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి-ఆర్ఎస్ఎస్‌లు ఎడ్యుకేషన్ మాఫియాను ప్రోత్సహించాయి : మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,జులై06(పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ విషయంపై ఒకవైపు విద్యార్థుల ఆందోళనలు, మరోవైపు ప్రతిపక్షాల విమర్శలతో మోడీ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో తాజాగా ప్రశ్నాపత్రాల్ని లీకేజ్ చేస్తూ.. విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చెలగాటమాడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే విమర్శించారు. మొత్తం విద్యావ్యవస్థను నియంత్రించడానికి బిజెపి-ఆర్ఎస్ఎస్‌లు 'ఎడ్యుకేషన్ మాఫియా'ను ప్రోత్సహించాయని ఖర్గే మోడీ సర్కార్‌పై మండిపడ్డారు. మళ్లీ నీట్-యుజి పరీక్షని నిర్వహించాలని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.'నీట్ యుజి పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ విషయంపై మొదట మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు.. ఎలాంటి లీకేజీ జరగలేదని తెలిపింది. లక్షలాది మంది యువతకు పచ్చి అబద్ధం చెబుతున్నారు. ఈ అబద్దాల వల్ల వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. కొన్నిచోట్ల మాత్రమే అక్రమాలు, మోసాలు జరిగాయి అని విద్యాశాఖ పేర్కొంది. ఇది పూర్తిగా తప్పుదారి పట్టిస్తుంది. మొత్తం విద్యావస్థను తమ ఆధీనంలోకి తీసుకుని బిజెపి-ఆర్ఎస్ఎస్ విద్యా మాఫియాను ప్రోత్సహించాయి. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మన విద్యావ్యవస్థను నాశనం చేసేందుకు పూనుకుంది.' అని ఖర్గే శనివారం ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలు కావచ్చు, నీట్ పరీక్షా పత్రం లీకేజ్ కావచ్చు.. ఇలా ఏదైనా మోడీ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేయడానికి పూనుకుంది. ఈ నేపథ్యంలో 1. నీట్-యుజి పరీక్షను మళ్లీ నిర్వహించాలి. ఈ పరీక్షను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలి. 2. అన్నీ పేపర్ లీక్ స్కామ్‌లను సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్రంగా విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్‌కు మరో షాక్

**హైదరాబాద్,జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అధికారం కోల్పోయి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిఆర్ఎస్ పార్టీకి వరుసగా షాకులు తగులుతున్నాయి. కారు గుర్తుపై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలోనే గులాబీ బాస్‌కు మరో షాక్ తగిలింది. తాజాగా, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి శనివారం ఉదయం సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదారంగా ఆహ్వానించారు. కాగా, ఈ రెండురోజుల్లో మరో ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం పార్టీలో చేరుతారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది.



## ఏసిటిఓ గెజిటెడ్ హెూదా ఇచ్చినచో ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడదు


**● ముహమ్మద్ ముజాహిద్ హుసేన్ వెల్లడి**

**హైదారాబాద్, జులై06(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఎ సి టి ఓ లకు గజిటెడ్ హెూదా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నికి గత ఏడు సంవత్సరాల నుండి ఈ సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వంలో కూడా తెలంగాణ శాసనసభలో మజిలీస్ పార్టీ శాసనసభ పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రభుత్వానికి రెండుసార్లు ప్రశ్నించడం జరిగింది. ఏ సి టి ఓలకు గజిటెడ్ హెూదా ఇచ్చినంత మాత్రాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఎటువంటి భారం పడదు అని అక్బరుద్దీన్ ఓవైసీ చెప్పడం జరిగింది ఆ ప్రభుత్వం లో ఏసీటీవోలకు గజిటెడ్ హెూదా కల్పించలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రజల సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కారం చేస్తుందని మేము కూడా అంతర్గంతంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడ్డాము కావున తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం తరపున మంత్రులకు అన్ని రాజకీయ పార్టీ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేయగా ప్రతి ఒక్కరు రాతపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖలు ఇవ్వడం జరిగింది అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఇప్పటికైనా బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయములో ఏ సి టి ఓ లకు సంబంధించిన ఫైల్ ను వెంటనే పరిష్కరించి ఏసీటీవోలకు గజిటెడ్ హెూదా వచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2లో 1 ఏ సి టి ఓ 2 డిప్యూటీ తాసిల్దార్ 3 కోపరేటివ్ రిజిస్టార్ 4 సబ్ రిజిస్టర్ 5




సబ్ ట్రెజరీ అధికారి 6 మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ 7 మున్సిపల్ కమిషనర్ లాంటి అధికారులు అందరూ గ్రూప్ 2 పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో పరిధిలో వస్తారు కానీ అన్ని శాఖల్లో పని చేస్తున్న ఈ అధికారులు గజిటెడ్ హెూదాలో కొనసాగుతున్నారు కానీ వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లు నాన్ గజిటెడ్ గా కొనసాగుతున్నారు కానీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షలలో ఎక్కువ మార్పులు సాధించిన వారికి ఏ సి టి ఓ గా వాణిజ్య పనుల శాఖలో కేటాయిస్తారు అలాంటి ఎక్కువ మార్కులు వచ్చిన అధికారులు నాన్ గజిటెడ్ కొనసాగుతున్నారు తక్కువ మార్కులు వచ్చిన అధికారులు గజిటెడ్ అధికారులుగా కొనసాగుతున్నారు ఎంత అన్యాయము జరుగుతుందో ఒక్కసారి ఆలోచించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఏసీటీవోలకు గజిటెడ్ హెూదా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఖజానాపై ఎలాంటి భారం కూడా పడదు ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా ఏసిటివోలకు గెజిటెడ్ హెూదా ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నాయి తెలంగాణ రాష్ట్రంలో ఏ సి టి ఓ లకు%శ్రీ% గజిటెడ్ హెూదా ఇవ్వాలని 2017 సంవత్సరములో అప్పటి రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ మిశ్రా ఐఏఎస్ కు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కలిసి మొట్టమొదటి రెప్రెసెంటేషన్ టిసిటిఎన్జీవోస్ సంఘం పక్షాన ఇచ్చిన అప్పటినుండి ఇప్పటివరకు ఏ సి టి ఓ లకు సంబంధించిన ఫైల్ మొట్టమొదటి పిఆర్సి కమిషన్ రికమండేషన్ చేయడం జరిగింది ఆర్థిక శాఖ ఆమోదం పరిచింది లా శాఖ ఆమోదం వచ్చింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ కూడా ఏసీటీవోలకు గెజిటెడ్ హెూదా ఇవ్వచ్చని లేక ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జేఏడీ రికమండేషన్ చేయడం జరిగింది తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘం లేక ఇవ్వడం జరిగింది తెలంగాణ వాణిజ్య పనుల శాఖ గజిటెడ్ ఉద్యోగుల సంఘం లేక ఇవ్వడం జరిగింది ఇంతమంది ఇంత చేసినప్పటికీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య పనుల శాఖ లో పనిచేస్తున ఏ సి టి ఓ లకు గజిటెడ్ హెూదా ఇప్పటివరకు కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ రజ్వి మాకు ఇప్పటికైనా న్యాయం చేసి ఏసీటీవోలకు గెజిటెడ్ హెూదా ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కలిసి సంఘం పక్షాన విజ్ఞప్తి పత్రం అందజేయడం జరిగింది.

## కుమ్మరుల జీవన గాధ హృదయ విదారకరం





**హైదరాబాద్, జవహర్ నగర్, జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**చేతి వృత్తులు కనుమరుగవుతున్నా ఈ కాలంలో తరతరాల నుండి వస్తున్న కుల వృత్తిని నిర్వర్తించే కుమ్మరి వృత్తిపై ఆధారపడిన జీవితాలు హృదయ విదారకరంగా తయ్యారయ్యాయి. దీని మీద జీవితం రోజు రోజుకు వర్ణణాతీతం. హైదరాబాదులో చుట్టుపక్కల ప్రాంతంలో నివసిస్తూ, జీవనాన్ని కోనసాగిస్తున్న కుమ్మరి కులస్తులు జవహార్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సుమారు 50 కుటుంబాలు ఇదే వృత్తిపై నేటికీ జీవనం కొనసాగిస్తున్నారు. దినదినంగా వారి జీవన విధానం కష్టాల పాలవుతున్నది. ఇక్కడ కుండలు చేయడం కోసం మట్టి దొరకక బయటి ప్రాంతం నుండి మట్టిని కొనుక్కొచ్చి, దాన్ని పెరుగులెక్క కలిపి, కుండని చేసే పాకం తీసుకొచ్చి, కుండలు చేస్తారు. నెల మొత్తం కష్టపడిన కష్టం, అవి అమ్మిన తర్వాత మాత్రమే వారి జీవనోపాధి గడుస్తుంది. తయారు చేసిన కుండలను అమ్ముకోవడం కోసం వారికి ప్రత్యేకమైన ప్రత్యేక మార్కెట్ లేని కారణంగా, వీటిని వేరే ప్రాంతాలకు తరలించే క్రమంలో అనేక నష్టాలకు గురి అవుతున్నారు. వీరి దగ్గర నుండి రిటైల్ వ్యాపారస్తులు కొనుక్కొని ప్రజలకు ఎక్కువ మొత్తంలో అమ్ముకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ కుమ్మరోళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత తొందరలో పరిష్కరించడానికి చొరవ చూపాలని స్థానిక కుమ్మరి వృత్తిలో ఉన్న కొందరు మనన్యూస్, మేడ్చల్-మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి దృష్టికి తీసుకొచ్చారు. చర్లల్లో కుంటలలో నుండి మట్టి తీసుకొచ్చి, ఎండబెట్టి, పౌడర్ చేసి, దాన్ని జల్లెడబట్టి, నీళ్లలో నానబెట్టి, వారం రోజులు తర్వాత నానిన మట్టిని మళ్లీ వడపోసి, వడపోసిన మట్టిని ఎండబెట్టి, ఎండబెట్టిన దాన్ని మట్టి పిసికే యంత్రంలో వేసి, పిసికిన తర్వాత సారె మీద పెట్టి, కావలసిన డిజైన్లలో కుండలు-తొట్టిలు మరియు బోనాల సందర్భంగా కుండలు లాంటివి సారె పైన చేస్తామన్నారు. కుండలను ఎండబెట్టి, ఎండిన తర్వాత బట్టిలో పెట్టి కాల్చి, కాల్చిన తర్వాత రిటైల్ వ్యాపారస్తులకు అమ్ము తున్నామని గుర్తుచేశారు. దీనివల్ల కష్టంగా నడుస్తున్న జీవితాలు ఇకమీదట అయినా బాగుపడాలని ఆశించారు. ఇప్పటివరకు తాము ఉపయోగించుకున్న మట్టి పిసికే సారె యంత్రం మాత్రమే తమ దగ్గర ఉందనీ, పక్కనున్న రాష్ట్రాల్లో ఈ వృత్తికి సంబంధిత అనేక యంత్రాలు అదునాతమైనవి. అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్లకు అన్నిరకాల సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకుంటుంనాయనని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న గవర్నమెంట్ కూడా తమకు అదునాతమైన యంత్రాలను సమకూర్చి పెట్టాలని కోరారు. తద్వారా ఆర్థిక మెరుగుదల పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని వెల్లడించారు.

## సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజెన్సీకి సాగునీరు అందించాలి

**● సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,గౌని ఐలయ్య**

**ఇల్లందు, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతానికి సాగునీరు అందించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు,గౌని ఐలయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ప్రాజెక్టుగా సీతారామ ఎత్తి పోతల ప్రాజెక్టు ఉంటుందని, అందులో భాగంగానే ఇల్లెందు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని కేసిఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందన్నారు.రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చి దాని నుండి బయ్యారం చెరువుతోపాటు డోర్నకల్, పాలేరు నియోజకవర్గాలకు కూడా నీరందిస్తామని ప్రాజెక్ట్ డిపిఆర్ లో ప్రకటించారన్నారు. సీతారామ ప్రాజెక్టులో కీలక రిజర్వాయర్ గా మారే రోళ్లపాడు చెరువులోనే 2016 ఫిబ్రవరి 16న అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకు నీరందిస్తామని,తర్వాత దశలలో మిగతా ప్రాంతాలకు విస్తరింప చేస్తామని ప్రకటించి ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలిచారని అన్నారు. 26 మండలాల్లో 16 ఏజెన్సీ ప్రాంతంలోనివే అయినప్పటికీ ఈ మండలాల ఆయకట్టు మిగిలిన పది మైదాన మండలాల అయకట్టులో సగం కూడా లేదు. పైగా సీతారామ కింద పేర్కొన్న ఆయకట్టులో మూడింటి 2వంతులు పాత ఆయకట్టు స్థిరీకరణకే కేటాయించారని అన్నారు. మొత్తం 6,74,387 ఎకరాల సాగు ప్రతిపాదనతో డిజైన్ చేయబడిన ఈ ప్రాజెక్టు ఆయకట్టులో 4,60,000 ఎకరాలు ప్రస్తుతం ఖమ్మం జిల్లా పరిధిలోనివే అన్నారు. అందులో 3,00,000 ఎకరాలు పాత ఆయకట్టు స్థిరీకరణ కోసమే డిజైన్



చేశారు.శంకు స్థాపన నాడే ఈ ప్రాజెక్టు డిజైన్ పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమ య్యాయని అన్నారు.ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నదిపై నిర్మించే ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రథమ ప్రాధాన్యతగా ఏజెన్సీ సాగునీటి అవసరాలు తీర్చేదిగా ఉండాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించమని అన్నారు.2018లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అధికార పార్టీలో చేరినప్పుడు సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లెందు నియోజకవర్గంలో మొత్తానికి ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని,అందు కోసమే నియోజకవర్గ అభివృద్ధిలో బాగంగా అధికార పార్టీలో చేరానని చెప్పుకొని విస్మరించారని అన్నారు.ఇదంతా ఒకటైతే ఇప్పుడు జరుగుతున్నది మరొకటి తలాపున ఉన్న గోదావరి నీళ్లను ముందు ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వాలని జరుగుతున్న ఆందోళనను చల్లబరిచేందుకు రెండవ దశలో ఇస్తామంటూ ఇప్పటిదాకా దాటవేస్తూ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు డీ పీ ఆర్ లో పేర్కొన్న ఏజెన్సీ ప్రాంత ఆయకట్టును కూడా అమాంతం తగ్గించి వేశారన్నారు.ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువును, బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మారుస్తామన్న బయ్యారం చెరువును డిజైన్ నుండి తీసేసారన్నారు.కేవలం నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం అవసరమైన పనులకే టెండర్లు నిర్వహించి గుట్టు చప్పుడు కాకుండా పనులు చేసుకుపోతున్నారు. కానీ ఇక్కడి నీటిని ఇక్కడ ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వకుండా నాగార్జున సాగర్ కాలువలకు అనుసంధానం చేసి మైదాన ప్రాంతానికి తీసుకెళ్తుంటే ప్రజాప్రతినిధులు నోరు విప్పడం లేదన్నారు.డిపిఆర్ లో ప్రకటించిన ఆయకట్టును కూడా తగ్గించి,ఏడు సంవత్సరాలు క్రితం శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువును,సాగునీటితో పాటు ఉక్కు పరిశ్రమ నీటి అవసరాలను కూడా తీరుస్తుందని చెప్పిన బయ్యారం చెరువును డిజైన్ నుండి తొలగిస్తుంటే చోద్యం చూస్తున్నారని విమర్శించారు. శంకుస్థాపన నాడు టిఆర్ఎస్ తరపున మంత్రిగా వున్న తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యేగా వున్న కోరం కనకయ్యలు నేడు అధికార కాంగ్రెస్ పార్టీలో అదే స్థానాల్లో వున్నారని,ఆంధ్రప్రదేశ్ లో జరిగిన జలదోపిడిని మించి జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు నీటి మళ్లింపును వీరు ఎలా సమర్థిస్తున్నారని అన్నారు. టిఆర్ ఎస్ ఏజెన్సీ ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని సరిచేయాల్సిన కాంగ్రెస్ అంతకు మించిన ద్రోహానికి పాల్పడుతోందన్నారు. రోళ్ళపాడును రిజర్వాయర్‌గా మార్చి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతానికి సాధించు కునేందుకు రెండు న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించే దశలవారీ ఆందోళన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, తుపాకుల నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు, పొడుగు నరసింహారావు,కొక్కు సారంగ పాణి,మోకాళ్ళ రమేష్,తోడేటి నాగేశ్వరరావు,ఎనగంటి రమేష్, రావురి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పులుకుర్తి లో తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**దామెర, జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** దామెర మండలం పులుకుర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ మరియు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ సర్పంచ్ గోవిందు అశోక్ పాల్గొని, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 05 శాన్వి గ్రామంలో జన్మించాడు. విద్యాభ్యాసం 1914లో ప్రాథమిక విద్య 1922 సంవత్సరంలో పాఠశాలలో త్రాగడానికి మంచి నీటి కుండలను మూడింటిని ఏర్పాటు చేశారు. ఒకటి హిందువులకు, రెండవది ముస్లింలకు ,మూడవది దళితులకు జగ్జీవన్ రావు గారు హిందువులకు ఏర్పాటు చేసిన కుండలో నుంచి నీరు తాగడం వలన అతనిని ప్రధానోపాధ్యాయుడు అవమానించడం జరిగింది. జగ్జీవన్ రామ్ గారు వెంటనే నీటి కుండలను పగలగొట్టి ఆత్మ గౌరవాన్ని చాటడంతో తో పాటు తిరుగుబాటు కూడా ప్రారంభించాడు గుర్తు చేశారు. 1931లో బి ఎస్ సి పూర్తి చేసి కలకత్తా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా పొందాడు. అతను అతి చిన్న వయసులోనే 27 సంవత్సరాల వయసులో బీహార్ నుండి శాసనసభ్యులుగా రాజకీయ రంగ ప్రవేశం చేసి, దేశ తొలి దళిత ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రి గా ఆహార ,కార్మిక ,ఉపాధి తంతి తపాలా,పునరావాస రవాణా ,వ్యవసాయం మరియు రైల్వే శాఖ మంత్రి విధులు నిర్వహించి భారతదేశానికి అనేక సేవలు చేశాడని ఆయన అన్నారు.దళిత ఉద్యమాలకు ఆద్యుడు జగ్జీవన్, 1935లో దళితులకు దేవాలయాలలో ప్రవేశం గూర్చి తిరుగుబాటు చేసిన వ్యక్తి , సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి జైలు పాలయ్యాడు ఆయన గుర్తు చేశారు. 1986 జూలై 06 న మరణించారు.ఈ కార్యక్రమంలో...పిఎసిఎస్ డైరెక్టర్ ఈదునూరి సంతోష స్వామి గోవిందు ఆదామ్, కుంటమల్ల రాజు, అక్కేశ్వరపు నగేష్, డాక్టర్ రాంబాబు, పాముల రమేష్ వర్మ ,ముంద్రాతి బిక్షపతి, ఓని నవీన్, పాముల రాజు, అక్కేపెల్లి సతీష్, గోవిందు బాబు, మహేష్, కొప్పుల లక్ష్మయ్య, విజయవర్ధన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ భాస్కర్ కలలుగన్న స్వప్నాన్ని, సేవలను ఆయన వారసుడిగా ముందుకు తీసుకెళ్తాను

- ఘనంగా ప్రణయ్ భాస్కర్ జయంతి-వర్ధంతి వేడుకలు
- బిజెపి నేత,కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్





**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాన్నగారు (దాస్యం ప్రణయ్ భాస్కర్) కలలుగన్న స్వప్నాన్ని, ఆయన చేసిన సేవలను ఆయన కొడుకుగా ముందుకు తీసుకెళ్తానని బిజెపి నేత, కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ అన్నారు. శనివారం ప్రణయ్ భాస్కర్ జయంతి–వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండ సుబేదారి ప్రాంగణంలో ప్రణయ్ అమర స్తూపానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు దాస్యం ప్రణయ్ అని కార్పొరేటర్, డాక్టర్ అభినవ్ భాస్కర్ అన్నారు. అంతకు ముందు జిల్లాలోని వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన దర్శన్ ప్రణయ్ జయంతి–వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ప్రణయ్ భాస్కర్ యువ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాస్యం అభినవ్ భాస్కర్ కుటుంబ సభ్యులు, యువ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా చిర్ర రాజు

- చిర్ర రాజును ఘనంగా సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్
- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్

**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ చిర్ర రాజు కి నూతనంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియామకమైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బైరి రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ ఉద్యమ నేతైన చిర్ర రాజుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా సముచిత స్థానం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బైరి రవి కృష్ణ గౌడ్ తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం చరిత్రలో మొట్టమొదటిసారిగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా చిర్ర రాజు కి రావడం గొప్ప విశేషమని, తెలుగు విభాగంలో అత్యున్నత గౌరవాన్ని పొందిన డాక్టర్ చిర్ర రాజుకి తెలుగు విభాగం పరిశోధక మిత్రుల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నట్లు రవి కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇన్చార్జి మామిడి శెట్టి నాగరాజు పటేల్, గోపా వర్కింగ్ ప్రెసిడెంట్ రామ గాని సుధాకర్, గౌడ యువజన సంఘం నాయకులు రంజిత్ పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయులు శ్రీరామాంజనేయులను సన్మానించిన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే వెంకటేష్

- పిఆర్‌టియు, తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి





**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల బదిలీలు , ప్రమోషన్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సందర్భంగా ఎలుకతుర్తి మండలం జెడ్పిహెచ్ఎస్ జిలుగుల నుండి బదిలీపై సమీప మండలమైన కమలాపూర్ కన్నూర్ గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహించబోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని బత్తిని శ్రీరామాంజనేయులుని, తెలంగాణ పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావులకర్ వెంకటేష్ (ఆర్కె) శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ.. పి ఆర్ టి యు –తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర శాఖలు చాలా సమన్వయంగా పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల, ఉద్యోగుల నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. బదిలీ, ప్రమోషన్ పొందినటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు, అభినందనలు, హర్షం వ్యక్తం చేశారు.


## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

- బాబూజీకి ఘనంగా నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్



**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం బాబుజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్(ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా, 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం సక్సెస్? చేయడంలో జగ్జీవన్? రామ్? కీలకపాత్ర పోషించారని, అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ (ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారన్నారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్? సభ్యుడిగా ఉన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009, 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారని, సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటియువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రవి కృష్ణ గౌడ్ అన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రాం వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి బాబుజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జగజీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త. భారత పార్లమెంట్ లో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్ప వ్యక్తి. దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కె దక్కుతుందని అన్నారు. 1957 లో ఎస్.సి. – ఎస్.టి లకు ప్రమోషన్ లలో రిజర్వేషన్ మొదటి సారి అమలులోకి తెచ్చారు. ఆహార మంత్రి గా దేశాన్ని తీవ్ర దుర్భిక్షం కోరం నుండి తప్పించి మొదటిసారి హరిత విప్లవం వైపు నడిపించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్.డి డిపార్టుమెంటు నేషనల్ కో–ఆర్డి నేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్,. మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, , ఏ. నాగరాజు, స్వామి చరణ్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు డాక్టర్ పి రామకృష్ణ, జిల్లా ఐ ఎన్ టి యు సి చైర్మన్ కూర వెంకట్, మాజీ కార్పొ రేటర్ ఏ. నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, బండారి జనార్ధన్ గౌడ్, మొహమ్మద్ అంకుష్,, సయ్యద్ అజ్గర్, మహమ్మద్ ఖుర్షీద్,, నల్ల సత్యనా రాయణ, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, మహిళా నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రారంభం



**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా 2024 –25 విద్యా సంవత్సరానికి గాను ఇంజనీరింగ్ కోర్సులో అడ్మిషన్ కోసం కౌన్సెలింగ్ శనివారం నుండి ప్రారంభం అయ్యాయి. ఇంజనీరింగ్ కోర్సులు అడ్మిషన్ కోసం విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కోసం హాజరయ్యే విద్యార్థులు ఎంసెట్ ర్యాంక్ సర్టిఫికెట్, క్యాస్ట్, ఇన్కమ్, ఇంటర్, ఎస్ఎస్సి, ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తీసుకొని రావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శనివారం విద్యార్థికి వెరిఫికేషన్ సర్టిఫికెట్ను ప్రిన్సిపల్ జ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ రమా, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి దేవాలయంలో శాకాంబరి ఉత్సవాలు ప్రారంభం



**వరంగల్ ప్రతినిధి, జులై 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** శనివారం నుండి ఈనెల 21 వరకు శ్రీ భద్రకాళి దేవాలయంలో శాకాంబరి నవరాత్రి మహోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని శాకాంబరి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. అమ్మవారికి సహస్ర కలశాభిషేకంతో శాఖంబరి మహోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఉదయం కాళీ క్రమంలో, సాయంత్రం కామేశ్వరి క్రమంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ప్రణయన్న ఆశయాల సాధనలో ముందుకెళ్తున్నాం..

- మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ శాసనసభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి–వర్ధంతి సందర్భంగా శనివారం పలు కార్యక్రమాల్లో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు ప్రణయ్ అన్న అని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. వారు చూపిన బాటలోనే నడుస్తూ... స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామా కు సైతం వెనకాడకుండా పోరాటం చేయడం జరిగిందన్నారు. మలిదశ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రణయ్ అన్న సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రజలకు రుణపడి, ఉమ్మడి జిల్లా వరంగల్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని సందర్భంగా తెలుపుతున్నానన్నారు.ప్రణయ్ భాస్కర్ జయంతి సందర్భంగా.... పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న లెప్రస్ కాలనీ, ఫాతిమానగర్ దగ్గర ఉన్న హౌస్ ఆఫ్ జాయ్, వడ్డేపల్లి చౌరస్తాలోని ప్రణయ్ మార్గ వద్ద, రెడ్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వద్ద, వడ్డేపల్లిలోని ప్రణయ్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసినివాళులర్పించారు. పండ్లు, ఆహార పదార్థాలు అందజేశారు.




## అక్షర విద్యార్థినికి నవోదయలో సీటు




**రామడుగు, జులై6(పిసిడబ్ల్యూ న్యూస్):** 2024-25, విద్యాసంవత్సరానికి గాను నిర్వహించిన జె ఎన్ వి, ఎంట్రన్స్ లో అక్షర హై స్కూల్-గోపాల్ రావుపేట విద్యార్థిని కోరే రిషిక, సీటు సాధించింది, ఆ విద్యార్థిని నీ కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్, డైరెక్టర్ మినుకుల రాధ, ఉపాధ్యాయ బృందం పూల గుచ్ఛం ఇచ్చి అభినందిచారు.ప్రతి సంవత్సరం నవోదయలో సీటు సాదిస్తున్న అక్షర స్కూల్ యాజమాన్యాన్ని పలువురు తల్లిదండ్రులు అభినందించారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు



**ఖమ్మం, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం ఎస్సీ ఎస్టీ బీసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో జాతీయ మహ చరిత్ర సృష్టించిన నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు . భారత జాతీయ రాజకీయ సామాజిక అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ . ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం సంతోషకరంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ సంఘం వ్యవస్థాపకులు జై భీమ్ నారమళ్ళ మరియు అధ్యక్షులు నారమళ్ళ రవి , జోషి , కార్యదర్శి కర్లపూడి వెంకన్న , సెక్రటరీ పల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకున్న విల్లూరి




**విశాఖపట్నం ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 పరిధిలో ఉన్న శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో స్వామివారికి పంచ పాత్ర బహుకరణ ఎస్కేయంఎల్ హార్డ్వేర్ అండ్ ప్లైవుడ్ వారి సహకారంతో బహూకరణ చేయడం జరిగినది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా పురోహితులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన కందుల

**విశాఖపట్నం ప్రతినిధి జులై 6 (పి సి డబ్ల్యూ న్యూస్ ):**విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోకే ఇచ్చి శాలువతో సత్కరించారు.అనంతరం కందులు నాగరాజు మాట్లాడుతూ విశాఖ నగరానికి పోలీస్ కమిషనర్ గా డైనమిక్ ఆఫీసర్ వచ్చారని కొనియాడారు.ఈయన ఆధ్వర్యంలో విశాఖ మరింత ప్రశాంతంగా ఫరీడవిల్లాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకి ఎంతో మార్పు తీసుకువచ్చిన సిపి భవిష్యత్తులో కూడా విశాఖ లో అసాంఘిక శక్తులను ముందు ఉంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.



## కరీంనగర్లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు...






**కరీంనగర్, జులై06(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని జగ్జీవన్ రావు విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోర్విఅరుణ్ కుమార్, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,లింగంపల్లి బాబుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు ఏఐసీసీ అధ్యక్షులుగా, కేంద్ర రక్షణ మరియు వ్యవసాయ శాఖ మంత్రులుగా పలు పదవులు చేపట్టి పదవులకే వన్నె తెచ్చినారని, దళితుల అభ్యున్నతి కోసం పాటు పాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని వారి ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చర్ల పద్మ, పులి ఆంజనేయులు గౌడ్, బానోతు శ్రావణ్ నాయక్, సిరాజ్ హుస్సేన్, సలీముద్దీన్, వెన్న రాజ మల్లయ్య, అహ్మద్ అలీ,కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, కల్వల రామచందర్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, రామిడి రాజిరెడ్డి, సలీముద్దీన్, దీకొండ శేఖర్, రాచర్ల పద్మ, పోరండ్ల రమేష్, సుంకరి గణపతి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, మంద మహేష్, పర్వత మల్లేశం,అస్తపురం తిరుమల, హసీనా, శిల్పా, గాలి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు




**సిరిసిల్ల,జులై06(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ భవన్ లో దళిత తొలి భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగన్న గారు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి గారు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానిమంత్రి శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగన్న పేర్కొన్నారు.శనివారం తెలంగాణ భవన్ లో శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగన్న గారు మాట్లాడుతూ శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచయాని కొనియాడారు.జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.రానున్న రోజుల్లో వారి ఆలోచన స్ఫూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను నిత్యం స్మరించుకునే విధంగా గౌరవ సిరిసిల్ల శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారు ప్రత్యేక చొరవతో సిరిసిల్ల నియోజకవర్గంలోని జిల్లెళ్ళ గ్రామములో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రారంభించిన వ్యవసాయ కళాశాలను డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి పెరుతో నెలకొల్పడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ గారు, తంగళ్ళపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి, సత్తార్, సత్యనారాయణ, కిషన్ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు

- 150 మంది పేద విద్యార్థులకు 2 లక్షల విలువైన బ్యాగులు, పుస్తకాలు వితరణ
- మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ

**ఖమ్మం, జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. రఘునాథపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 150 మంది విద్యార్థులకు శనివారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై లు, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలు, బ్యాగులు, టైలు, బెల్టులు అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.



## టిసిటిఎన్జీవో సంఘానికి అన్ని రకాలుగా సహకరిస్తాం





- స్టేట్ టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీష్ జనరల్ సెక్రటరీ ముహమ్మద్ ముజీబ్ వెల్లడి

**హైదరాబాద్, జులై06(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి స్థాపించబడ్డ టీఎన్జీవో సంఘానికి అప్పటినుండి ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సంపూర్ణంగా మద్దతు వస్తున్నారు కనుక తెలంగాణ జేఏసీ సంఘంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి కూడా సభ్యత జేఏసీలో కల్పించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ అంతట వాణిజ్య పనుల శాఖ లో పనిచేస్తున్న టిసిటిఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు కార్యదర్శులతో కలిసి టీఎన్జీవోస్ కేంద్ర కార్యాలయం భవనములో సమావేశం అవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీఎన్జీవోస్ సంఘం ఇచ్చే పిలుపును అన్ని రకాలుగా సంపూర్ణంగా మద్దతిస్తూ వారితో అడుగులో అడుగు వేసి కలిసి నడుస్తామని టీ సిటీ ఎన్జీవోస్ సంఘ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో టీఎన్జీవోస్ అధ్యక్షులుగా జగదీశ్వర్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముజీబ్ శాలువలతో పుష్పగుచ్చాలతో భారీ ఎత్తున సన్మానం చేసి నూతనంగా ఎన్నికైన వారికి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అన్ని సమస్యలపై మాట్లాడడానికి మీతో మేము కూడా కలిసి వస్తామని ఏ ఉద్యోగుల సమస్యలు ఉన్నాచో మీ ఆధ్వర్యంలో మా సంఘానికి దృష్టికి తీసుకొని వచ్చినచో అన్ని రకాల సహకారాలు ఉంటాయని మీ యొక్క సమస్యల పరిష్కారం కొరకు మా వంతు కృషి చేస్తామని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీష్ మహమ్మద్ ముజీబ్ ఈ సందర్భంగా టి సి టి ఎన్జీవోస్ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జరిగిన ఉద్యమంలో కూడా టి సి టి ఎన్జీవోస్ సంఘం ఎంతో ఉద్యమించింది అని మాకు ప్రతిసారి కలిసి వచ్చి సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన సంఘం టిసిటిఎన్జీవోస్ అని గర్వంగా ఉందని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీష్ అన్నారు ఈ సందర్భంగా సంఘ నాయకులు జి బిక్షపతి ఎన్వి రమేష్, గోపి కిషోర్ జి ప్రభాకర్, ప్రవీణ్, మహమ్మద్ అఖిల్, హరికృష్ణ, సాయి కృష్ణ ,సయ్యద్ ముజీబ్, పి శ్రీనివాస్ శర్మ, రమేష్ సయ్యద్ కుదురత్ అలీ మహమ్మద్ ఫహీం మహమ్మద్ అజార్ దీపక్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం




**ఖమ్మం, జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలో శనివారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం డిస్ట్రిక్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ మనోజ్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ గాయత్రి రవి తనయుడు వద్దిరాజు సాయి నిఖిల్ , సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ సెక్రెటరీ ఎస్ కోటేశ్వరరావు , తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ , తెలంగాణ స్టేట్ జనరల్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ జోసెఫ్ గౌడు , మల్కాజ్గిరి ప్రెసిడెంట్ రమేష్ బాబు , టీఎన్జీవో ఎస్ యూనియన్ ప్రెసిడెంట్ అఫ్జల్ హుస్సేన్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించి మాట్లాడారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో యువతకు వ్యాయామం చాలా ప్రధానమైందని అన్నారు . వ్యాయామం చేయడం వల్ల శరీరం మరియు మనసు చాలా ఉత్సాహంగా తేలికగా ఉంటుంది . దీనివలన బాడీ ఫిట్నెస్ ఉండి శరీరం ఒక ఆకృతిని కలిగి ఉంటుందన్నారు . ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారితో రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపిస్తామని వెల్ల డించారు. వివిధ బరువు కేటగిరిల్లో పురుష లకు , మహిళలకు వేర్వేరుగా పోటీలు ఉన్నాయన్నారు . మినిమం 10 మరియు 15 డిస్ట్రిక్ట్ నుంచి వచ్చారని , సుమారు 150 మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో క్లాసిక్ జిమ్ ఫిట్నెస్, కార్డీఓ ప్రొప్రైటర్ శ్రీమతి సిహెచ్ నగిన చౌదరి , నేషనల్ క్యాట్ వన్ రిఫరీ పవర్ లిఫ్ట్ సీనియర్స్ ప్రభాకర్ , ప్రవీణ్ కుమార్ , ఎంటర్ప్రెనార్ పీటీ ఆర్కే ప్రసాద్ , క్లాసిక్ జిమ్ కార్తికేయ , ఖమ్మం డిస్ట్రిక్ట్ హాకర్ ప్రెసిడెంట్ ఎల్ నరేంద్ర , ఎంటర్ప్రెనురే ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతా ప్రచార సాధకులు గీతా గాన గంధర్వ ఎండూరి కృష్ణమూర్తికి ఘన సన్మానం

**విశాఖపట్నం ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు, విశాఖపట్నం, వన్ టౌన్ నందు ఉన్న గీతా ప్రచార సమితి వ్యవస్థాపకులు ఎండూరి. కృష్ణమూర్తి ని, మట్టపల్లి చలమయ్య తనయులు మట్టపల్లి. హనుమంతరావు , యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవాత్సవ్ చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గీతా ప్రసార సమితిలో కోశాధికారిగాను, అధ్యక్షులుగాను, ప్రస్తుతం గౌరవ అధ్యక్షులుగా 25 సంవత్సరాలు సేవ చేశారు, లక్ష మంది విద్యార్థులకు గీతా పారాయణం నేర్పించారు. నిత్యం బాల, బాలికలకు యోగ, గీతా, వేద, గణితం నేర్పించారు.8 గీతా శిక్షణ శిబిరాల్లో 397 మందికి గీతా పారాయణ శిక్షణను ఇచ్చారు. అమెరికా వెళ్ళినప్పుడు ఇండియానా స్టేట్ శివాలయంలో గీతా ప్రథమ అధ్యాయం పై ప్రవచనం చేశారు, అని ఆయన తెలిపారు. సేవా రత్న , గీతా గాన గంధర్వ కృష్ణమూర్తి ని సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలిపారు. అనంతరం కృష్ణ మూర్తికి సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాద పూజ నిర్వహించారు. సంస్థ సభ్యులు గజపతి స్వామి, పైడి రాజు, అప్పలకొండ, బానోజీరావు, నల్ల రాజు మొదలైన వారు పాల్గొన్నారు.



# కొండాయ్య పల్లి వాసి నాగరాజు తుమ్మల గారికి డాక్టరేటు పట్టా



**గంగాధర, 6(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా,గంగాధర మండలం కొండాయపల్లి గ్రామానికి చెందిన తుమ్మల నాగరాజుకు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల గ్రామ ప్రజలు,యువకులు హర్షం వ్యక్తం చేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన తుమ్మల నాగరాజుకు ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి హైపర్‌స్పెక్ట్రల్ శాటిలైట్ డేటాను ఉపయోగించి కరీంనగర్ , ఆదిలాబాద్‌లో మైనింగ్ ఏరియా కారణంగా క్షీణత ప్రాంతాన్ని అంచనా వేయడం అనే అంశంపై ప్రొపెసర్ నర్సింగ్ రావు, జియాలజి డిపార్ట్మెంట్ నేతృత్వములో పరిశోధన చేసినందుకు నాగరాజు తుమ్మల గారికి డాక్టరేటు లభించింది. ఈ పరిశోధన ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి మొట్ట మొదటిది కావడము విశేషము. సైంటిస్ట్స్ , ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ ఇలాంటి రీసెర్చ్ ప్రాజెక్ట్స్, భవిషత్తు ప్లానింగ్ కొరకు నాసాకు, ఇస్రోకి , మైనింగ్ మినరల్స్ , అగ్రికల్చర్ మరియు ఎన్విరాన్మెంటల్ మొదలగు డిపార్ట్మెంట్లకు ఉపయోగపడుతాయి.నాగరాజుకు డాక్టరేట్ పొందడం పట్ల కొండాయపల్లి గ్రామ ప్రజలు నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్య మంత్రి సహాయ నిధి

- వరంగల్ కడియం ఎంపీ, డా. కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి, జూలై 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** జఫర్గడ్ మండలం కునూరు చెందిన పోతోజు రేవతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1లక్ష 60వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అందజేశారు.అదే విధంగా వేలేరు మండల కేంద్రానికి గ్రామానికి చెందిన బిల్లా రాధ భర్త రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ.2లక్ష 30వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు ఆర్థిక సాయన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు

**హనుమకొండ ప్రతినిధి, జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు మాట్లాడుతూ.. ఐక్య రాజ్య సమితి 1923 నుండి జూలై మొదటి శనివారం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ సహకర దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ఈ సహకార సంఘాల ద్వారా ఆర్థిక సామాజిక సాంస్కృతిక, రాజకీయ పురోగతికి దోహద పడుతూ తమ జీవితాలను సమర్థవంతంగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు.ఈ సహకర సంస్థల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా 280 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి తెలిపారు. భవిష్యత్తులో సహకార సంస్థలను మరింత బలోపేతము చేయటానికి సభ్యులు ఇతోదిక సేవలు అందించడానికి తోడ్పాటు అందించవలిసినదిగా కోరుకుంటూ సహకార మిత్రులకు, సహకార సంస్థల అభివృద్ధికి కృషి చేయుచున్న సోదరసోదరీమణులందరికి సహకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ ఎండి వజీర్ సుల్తాన్, డైరెక్టర్లు మాడుగుల రమేష్, చెట్టుపల్లి మురళీధర్,రవి రాజా, పులిపాక శ్రీనివాస్, సాంపల్లి నర్సింహారావు, కేసీటిసీ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ యాకుబ్, కేసీటీసీ ఫాకల్టీ రాజయ్య, జిఎం ఉషశ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధుసూదన్, గంప స్రవంతి, గొట్టం స్రవంతి, కృష్ణమోహన్, బ్యాంకు మేనేజర్లు మరియు సిబ్బంది పీఏసీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.







# ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నికలసిన బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు




**హనుమకొండ ప్రతినిధి, జూలై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరిని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్లు, ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య కి వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డా.కడియం కావ్య గార్లు మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణాలు, మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మరియు ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు శశికాంత్, వెంకన్న, ఉద్యోగులు ఉన్నారు.

# కర్ర విరిగితే కాటికి పోవాల్సిందేనా ...

- పిసిడబ్ల్యూ న్యూస్‌లో వచ్చిన వార్త కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు







**తొర్రూర్ ప్రతినిది, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్ర విరిగితే కాటికి పోవాల్సిందేనా అనే పి సి డబ్ల్యూ లో వచ్చిన కథనానికి చిన్న వంగరకు చెందిన లైను ఏ ఈ లైన్మెన్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని కంటాయపాలెం గ్రామ శివారు పల్లె ప్రకృతి వనం కు అతి సమీపంలో రహదారి పక్కనే ఉన్న నామిలి నారా చెట్టును నరికి పచ్చని చెట్టుకే విద్యుత్ తీగల చుట్టి పక్కనే ఉన్న పొలంలో విద్యుత్ స్తంభంలా కర్రతో అమర్చిన విద్యుత్ లైన్ నేలకు మూడు ఫీట్ల ఎత్తులో పడిపోయింది. ఈ విషయంపై సంబంధించిన లైన్మెన్ శ్రీకాంత్ను వివరణ కోరగా ఆ ప్రాంతంలో ఉన్న రైతు విద్యుత్ అధికారులకు తెలియకుండా ప్రైవేట్ వారితో విద్యుత్తు లైన్ ను సమకూర్చుకున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఏఈ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగిందని అన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న వ్యవసాయదారుడు డబల్ డి డి కట్టినప్పటికీ విద్యుత్ స్తంభాలు రాకపోవడంతో కర్రల సహాయంతో సుమారు 200 మీటర్ల వరకు లైన్ తీసుకువెళ్లారు. విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా సర్వీస్ వైర్లు లాగినందుకు చిన్న వంగర కు చెందిన విద్యుత్ లైన్ ను తొలగించడం జరిగిందని లైన్మెన్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆ ప్రాంత రైతులు డబల్ డి డి కట్టినప్పటికీ విద్యుత్ స్తంభాలు రాకపోవడం ఏమిటంటే ప్రశ్నిస్తున్నారు. అంత దూరం విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకున్న రైతు పరిస్థితి ఏమిటని అంటున్నారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమా లేక మరే విషయం పైన అయినా వారికి తెలియకుండా ఇదంతా ఏమీ జరగదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు డబల్ డి డి కట్టిన సదరు రైతుకు విద్యుత్ స్తంభాలు నాటి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు. పంటలు పండించుకునే సమయం కావడం ఇటు వర్షాలు లేకపోవడంతో బోరు బావుల పైన ఆధారపడి ఉన్నారని వారు గుర్తు చేస్తున్నారు.

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జులై 6 (పీసీడబ్ల్యు న్యూస్):**రాబోయే వర్షాల దృష్ట్యా భద్రాచలం వద్ద గోదావరి నది వద్ద నీటిమట్టాన్ని పరిశీలిస్తూ పెరిగే క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అధికారులకు సూచించారు. కూనవరం రోడ్డులో నూతˇనంగా నిర్మితమవుతున్న కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు.అధికంగా వర్షాలు పడి వరదలు సంభవిస్తే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవా లని,ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా సన్నద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.

### భద్రాచలం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

గోదావరి నది పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణా,గుట్కా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.బాధితులకు సత్వర న్యాయం అందేలా భాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ ఐపిఎస్,భద్రాచలం సీఐ సంజీవరావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్,ఎస్సై విజయలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీ రామా సహాయం రఘురాం రెడ్డిని కలిసిన ఆరవ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం, జులై 6 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా ఖమ్మం వచ్చిన పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు రామా సహాయం రఘురాం రెడ్డిని ఆరవ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిపెల్లి మహేష్ మరియు యూత్ సభ్యులతో కలిసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . ఈ సందర్భంగా ఎంపీ నియోజకవర్గ నికి తనవంతుగా చేయాల్సి నటువంటి అభివృద్ధి పనులను చేసి పార్టీ బలోపేతానికి మరియు జిల్లా అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరడం జరిగినది . ఈ కార్యక్రమంలో మాతంగి మనోజ్ , రాయబారపు విక్రమ్ , మల మట్టి రాజీవ్ , ఎస్.కె సమీర్ , ఆకుల రాజు , మల్లెల రాకేష్ , సాయి , సూర్య , చారు మురళి , ఉల్లి భాస్కర్‌లు పాల్గొన్నారు.

# విల్లూరి భాస్కర రావు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ వర్ధంతి




**విశాఖపట్నం ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు కార్పొరేటర్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమర యోధులు 40 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ చరిత్రలో ఒక చిన్న మచ్చ కూడా లేని నాయకుడని అలాంటి నాయకుడు నాయకత్వంలో ఇప్పుడు ఉన్న ప్రతి నాయకుడు కూడా అడుగుడు లు వేయాలని అలాగే ఇప్పుడు మన భరత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర ఎంతో ఉందని విల్లూరి భాస్కర రావు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో 35వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోనగర్ కార్యవర్గ సభ్యులు సుధాకర్‌కి సమస్యలపై వినతి పత్రం



**విశాఖపట్నం ప్రతినిధి, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆటోనగర్ కార్యవర్గ సభ్యులు విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ ని కలిసి తమ సమస్యలని విన్నవించుకుంటూ ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సమస్యలపై సానుకూలంగా స్పందించిన సీతంరాజు సుధాకర్ ఈ సమస్యలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, ఆటోనగర్ కార్యవర్గ ప్రెసిడెంట్ ఖాజావలి, వైస్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్, సెక్రటరీ షేక్ రియాజ్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిస కావద్దు జీవితం పాడు చేసుకోవద్దు: వన్ టౌన్ ఎస్ఐ ఆదిలక్ష్మి

**విశాఖపట్నం ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యు న్యూస్):** డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ. ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు డా.కే. ఫక్కీరప్ప, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ వన్ టౌన్ సి ఐ భాస్కర్ రావు ఆధ్వర్యంలో వారి పర్యవేక్షణలో చిలకపేట నగరంలో పార్కులు, షాపింగ్ మాల్స్ మరియు పబ్లిక్ ప్రదేశాలలో స్థానిక ప్రజలకు సంబంధిత పోలీస్ అధికారులు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, దొంగతనాలు మొదలైన అంశాలపై వారికి అవగాహన కల్పించారు. వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడుగా సిద్దోజు కృష్ణమూర్తి



**పరకాల, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల మండలంలోని నాగారం గ్రామ విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా సిద్దోజు కృష్ణమూర్తి , గౌరవ అధ్యక్షులు గా కలకొండ కృష్ణమూర్తి , ఉపాధ్యక్షులు గా బాలాజీ వేదమూర్తి, ప్రధాన కార్యదర్శి గా బాలాజీ నవీన్, కోశాధికారి గా కలకొండ రాజేందర్, గుడి చైర్మన్ గా బాలాజీ వెంకటేశ్వర్లు లను కుల సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. అనంతరం గ్రామ సభ్యులు నూతన కమిటీ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఉచితంగా కుక్కలకు రేబిస్ టీకాల పంపిణీ

- పశు వైద్యాధికారి డాక్టర్ బి. వినయ్



**పరకాల, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రపంచ జినోసిస్ డే ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక పశు వైద్యశాలలో శనివారం పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేసే కార్యక్రమం స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ బి. వినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా రాయపర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేబస్ వ్యాధి అనేది కుక్కల నుండి మనుషులకు వ్యాపిస్తుంది. కాబట్టి ముందస్తుగా పెట్ ఓనర్స్ (కుక్కల పెంపకం దారులు) కచ్చితంగా ప్రతి సంవత్సరం పెంపుడు కుక్కలకు రెబిస్ టీకాలు వేయించుకోవాలని అన్నారు. అనంతరం పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కల్పన ,అశోక్ ,నందిని, రవీందర్ ,రమేష్, కుక్కల పెంపకం దారులు ,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యను కలిసిన కార్పొరేటర్లు



**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలుగా పోటీ చేసి, ఘన విజయాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని, శనివారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను, 5వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, కార్పొరేటర్లు, నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న పురుమాళ్ళ శ్రీనివాస్....

**కరీంనగర్, జులై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** బొమ్మకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వ్యవస్థాపకులు యాదవ ముద్దుబిడ్డ స్వర్గీయ కామ్రేడ్ కీ.శే.కాల్వ నర్సయ్య యాదవ్ 5వ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామంలోని అతని విగ్రహం మరియు స్థూపం వద్ద ఘన నివాళి అర్పించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కాల్వ నర్సయ్య కుటుంబసభ్యులు,గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు



# దోపిడి వ్యవస్థ ఉన్నంతకాలం తిరుగుబాట్లు ఉంటాయి ..! పెట్టుబడి దారి వ్యవస్థ ఉన్నంతకాలం సంక్షోభాలు ఉంటాయి...!!

- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య






**కేసముద్రం, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలో సిపిఎం మహబూబాబాద్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 3వ రోజు పార్టీ నిర్మాణం పని పద్ధతులు అనే అంశంపై సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యులు జి నాగయ్య బోధించారు.మార్క్సిజం- లెనినిజం ప్రాతిపదికన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఏర్పడిందని,దోపిడి ఉన్నంత కాలం తిరుగుబాట్లు ఉంటాయని,పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం సంక్షోభాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రకృతి నియమాలు ప్రాతిపదికన మార్పు విప్లవం ఆనివార్య మన్నారు.మార్క్సిస్టు సిద్ధాంతం ఉన్నతమైన సామాజిక శాస్త్రం అన్నారు. ఆదిమ సమాజం నుండి పెట్టుబడిదారి సమాజం వరకు అనేక వర్గ ఉద్యమాలతో మార్పులు సంభవించాయని, సోవిట్ రష్యా విప్లవంతో అనేక దేశాలలో సోషలిస్టు దేశాలుగా కొనసాగుతున్నాయని, సోషలిస్టు వ్యవస్థ ఏర్పడి వందేళ్ళకు పైగా కొనసాగుతుందని అన్నారు. భారతదేశంలో వ్యవసాయక విప్లవం,కార్మిక వర్గ నాయకత్వన కార్యక్రమం రూపొందింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కర్తవ్యాలను బోధించారు. ఈ మూడు రోజుల క్లాసు కు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. కేసముద్రం మండల పార్టీ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులకు వసతులు సౌకర్యాలు అందించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య,ఆకుల రాజు, అలవాల వీరన్న, శెట్టి వెంకన్న,కందునూరు శ్రీనివాస్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండ రాజన్న,బొమ్మన అశోక్, కుర్ర మహేష్, సమ్మెట రాజమౌళి, కుంట ఉపేందర్, గాడిపెల్లి ప్రమీల, కందునూరి కవిత, దుడ్డేల రామ్మూర్తి,భూక్య హరినాయక్, గుణగంటి మోహన్,మలిగేటి కోటయ్య, నంబూరి మధు, పెరుమాళ్ల తిలక్ బాబు, ఎండి యాకూబ్, ఉప్పనపల్లి శ్రీనివాస్, దుండి వీరన్న ,పిట్టల వెంకన్న, మచ్చ వెంకన్న నక్క సైదులు గౌని వెంకన్న, దుగ్గి లక్ష్మీనారాయణ, బానోత్ వెంకన్న, యమగాని వెంకన్న, మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భారీ గుంతలు, స్పీడ్ బ్రేకర్లతో అస్తవ్యస్తంగా మారిన రహదారి ?

- తొర్రూరు నుండి కంటయపాలెం పోయే రహదారి పై వాహనదారుల అవస్థలు



**తొర్రూరు ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా లో ప్రధాన రెవిన్యూ డివిజన్లో తొర్రూరు ఒకటి. ఆదాయం ఎంత వచ్చినా అభివృద్ధి పనులకు మాత్రం తొర్రూరు పట్టణంలో అభివృద్ధి పనులు శూన్యమనే అంటున్నారు స్థానిక ప్రజలు. మున్సిపాలిటీ అధికారులు మాత్రం వారి సీటును కాపాడుకోవడమే తప్ప బయట అభివృద్ధి పనుల విషయంలో పార్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తోరూర్ పట్టణ ప్రధాన రహదారి నుండి కంటాయపాలెం పోయే రహదారి ఎల్ఐసి కార్యాలయప్రాంతంలో ఉన్న కొద్ది దూరంలో భారీ గుంతలు ఏర్పడి వాటికి తోడుగా ఇష్ట రాజ్యాంగ వేసిన స్పీడ్ బ్రేకర్లు అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే భారీ వాహనాలు కూడా స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డు లేక వాహనాలు వాటికున్న పార్టీలు విరిగిపోతున్నాయని మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా గతంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని కోరుతున్నారు. రహదారి మొత్తం దుమ్ము ధూళితో నిండిపోయి ఆ ప్రాంత గృహాల వారికే కాకుండా వ్యాపారస్తుల వారికి కూడా వచ్చి వెళ్లే వాహనాల దుమ్ము దూళి తో ఆరోగ్యం చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నామని పేర్కొంటున్నారు.

# ఉచిత ఖాతా బుక్ ప్రింట్ సౌకర్యం

- ఏపీజీవీబీ టేకుమట్ల బ్యాంకు మిత్ర వద్ద ప్రారంభించిన అడిషనల్ మేనేజర్ నాగ మల్లేశం, టేకుమట్ల మేనేజర్ రాము. ఐరిక్స్ మేనేజర్ శోభన్

**టేకుమట్ల, జులై 6 (పిసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఏపీజీవీబీ టేకుమట్ల శాఖ ఆధ్వర్యంలో శనివారం టేకుమట్ల(సి ఎస్ పి) బ్యాంకు మిత్ర రేణుకుంట్ల రజిత ఖాతాదారుల సేవ కేంద్రం వద్ద ఉచిత పాస్ బుక్ ప్రింట్ సౌకర్యాన్ని జిల్లా అడిషనల్ మేనేజర్ నాగ మల్లేశం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకులో బ్యాంకు సిబ్బందికి ఖాతాదారుల రద్దీ, సిబ్బంది యొక్క పనులు ఎక్కువ ఉండడంతో పాస్ బుక్ ప్రింట్ ను తీయడం వీలుకాక పోవడం వల్ల ఏపీజీవీబీ బ్యాంకు ఖాతాదారులను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యము కొరకు టేకుమట్ల ఖాతాదారుల సేవ కేంద్రం వద్ద ఉచిత పాస్ బుక్ ప్రింట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. కావున ఖాతాదారులు గమనించి వారి వద్ద ఉచితంగా పాసుబుక్కు ప్రింటును పొందగలరని ఆయన అన్నారు. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో అడిషనల్ మేనేజర్ తో పాటు ఏపీజీవీబీ టేకుమట్ల శాఖ మేనేజర్ రాము, ఫీల్డ్ ఆఫీసర్ రవి , ప్రశాంత్,ఐరిక్స్ మేనేజర్ శోభన్, ఐరిక్స్ ఛానల్ మేనేజర్ రాజిరెడ్డి, బ్యాంకు మిత్ర రేణికుంట్ల రజిత, రాజేందర్, గ్రామ దీపిక సరోజన ఖాతాదారులు పాల్గొన్నారు.



# సైబర్ హైజీన్ (సైబర్ పరిశుభ్రత) పోస్టర్ విడుదల చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్



**మహబూబాబాద్,జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ చేతుల "సైబర్ హైజీన్" పోస్టర్ విడుదల చేశారు. ఇందులో సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలి అంటే చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులు గురించి ప్రచురించడం జరిగింది..ఈ పోస్టర్ ను ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, గవర్నమెంట్ ఆఫీసులు, స్కూల్స్, కాలేజెస్ మరియు ఇతర ప్రదేశాల్లో అంటించి ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించడం దీని లక్ష్యమని ఎస్పీ తెలిపారు. చేయవలసిన పనులు - ధృడమైన మరియు పొడవైన పాస్వర్డ్ లను ఉపయోగించాలి మరియు వాటిని తరచుగా మార్చుతూ ఉండాలి- మీ సోషల్ మీడియా ఖాతాలలో డేటా గోప్యత సెట్టింగ్స్ ఉపయోగించి మరియు వాటిని ప్రైవేట్ గా ఉంచాలి- ఉపయోగంలో లేనపుడు మీ కంప్యూటర్ మరియు మొబైల్ ఫోన్ లాక్ చేయండి- మీ ఆన్లైన్ ఖాతాల కోసం రెండు దశల ప్రామాణీకరణ( టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్) ఉపయోగించండి- మొబైల్ అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసేటప్పుడు కాల్స్, కాంటాక్ట్స్, మెసేజెస్, మీడియా మరియు లోకేషన్ ఆక్సెస్ అవసరం ఐతేనే ఆలోచించి ఇవ్వండి- వెబ్సైట్ బ్రౌస్ చేసేటప్పుడు ముందు urlలో https:// కోసం తనిఖీ చేయండి చేయకూడని పనులు - అపరిచితులు పంపిన లింక్స్ లేదా వెబ్సైట్ లలో పాప్ అప్స్ క్లిక్ చేయకూడదు- అపరిచిత వ్యక్తులకు మీ బ్యాంకు కార్డు యొక్క CVVతో సహా మీ వ్యక్తిగత సమాచారం, OTP క్రెడిట్/డెబిట్ కార్డు సమాచారం చెప్పకూడదు - తప్పుడు సూచనలు చేస్తూ మెయిల్స్ లలో పోర్న్ సైట్లు విక్షించమని మీకు వచ్చే సందేశాలను నమ్మవద్దు- మీ స్నేహితులు బంధువులు లేదా పై అధికారుల యొక్క వాట్సాప్ డీపీ లతో డబ్బును అడిగినట్లయితే నమ్మకండి - నమ్మదగని మూలం నుండి వచ్చిన మెయిల్స్ లేదా అటాచ్మెంట్ ఓపెన్ చేయవద్దు - మీ కంప్యూటర్లు/ మొబైల్ లలో అసురక్షిత /అన్ వెరిఫైడ్ ప్రోగ్రామ్ లను ఇన్స్టాల్ చేయవద్దు- ఎనీ డెస్క్ లేదా టీం వ్యూయర్ వంటి రిమోట్ అప్లికేషన్లను డౌన్లోడ్ చేయకండి- ఓపెన్/పబ్లిక్ వైఫై నెట్వర్క్ లను ఉపయోగించవద్దు - పబ్లిక్ ప్రదేశాలలో USB పోర్టులతో చార్జింగ్ పెట్టకండి- పార్ట్ టైం జాబులు లేదా వర్క్ ఫ్రం హోం అని వచ్చే కాల్స్ లేదా సందేశాలను నమ్మకండి మరియు రెస్పాండ్ అవ్వకండి- స్టాక్స్‌లో/ IPOsలో పెట్టుబడి పెట్టే ముందు నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫారం పట్ల జాగ్రత్త వహించాలి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా సైబర్ నేరాల బారిన పడవద్దని, ఫోన్ కు వచ్చే ఎటువంటి అసంబంధిత లింక్ ను ఓపెన్ చేయవద్దని, బ్యాంకు వివరాలు, ఓటీపి ,పాస్వర్డ్స్ ఎవరికి తెలియచేయవద్దని, అనుకోని విధంగా మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి డయల్ చేయాలని లేదా www.cybercrime.gov.in కు లాగిన్ చేసి కంప్లైంట్ నమోదు చేయవలసిందిగా ఎస్పీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య,మహబూబాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ శ్రీనివాసరావు , డీఎస్పీ మహబూబాబాద్ తిరుపతి రావు,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్,రూరల్ సీఐ శరవయ్య, కురవి ఎస్.ఐ గోపి, రూరల్ ఎస్.ఐ దీపిక, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళిలు



**మేడ్చల్ -మల్కాజ్గిరి,జులై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప కాలనీ అంబేద్కర్ మరియు జగజీవ్ రామ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మరియు డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎం అర్ పి ఎస్ అధ్యక్షులు డాక్టర్ గోల్లూరి రాజు మరియు కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజల డాక్టర్ గోల్లూరి రాజు మరియు నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో జాతీయ రాజకీయంగా,సామాజికంగా అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం సంతోషకరంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ మరియు మైనారిటీ నాయకులు రాజ, బ్రమ్మం, ఎర్ర కృష్ణ, రమేష్, మహేందర్,విష్ణు, సిరిసిల్ల శ్రీనివాస్, పంగ నరసింహ,ఎల్లయ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొని బాబూ జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేశారు.

# పౌరసరఫరాల గోదాంకు రక్షణ కరువు ?

- చిమ్మ చీకట్లో ఆరు లారీల నిలిపివేత?
- ప్రధాన ద్వారానికి తాళం వేయని వైనం.

**తొర్రూరు ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ సొమ్ము అంటేనే ఎవరికి బాధ్యతలు లేవన్నట్లుగా వదిలేస్తారు.? ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ,గోదాములు ఇలా ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు పలుచోట్ల రక్షణగా ఉండాల్సిన సెక్యూరిటీ సిబ్బంది ఎవరు చూస్తారులే అని రాత్రి సమయంలో వారి గృహాలలోకి వెళ్లి పడుకోవటం ఆనవాయితీగా మారింది.? మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో గల పౌరసరఫరాల గోదాం కు రక్షణ కరువైంది. బియ్యం లోడ్ కు వచ్చిన లారీలు కొన్ని అందులోనే వదిలేసి వెళ్ళటమే కాకుండా గోదాం సిబ్బంది కూడా వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని దానికి నిదర్శనం ఇక్కడే కనబడుతుంది. గోదాం చుట్టూ ఎక్కడా కూడా విద్యుత్ దీపాలు లేకుండా చిమ్మ చీకట్లో ఉండటమే కాకుండా ప్రధాన గేటుకు కూడా తాళం వేయకుండా వదిలేసి వెళ్లిన దృశ్యాలను మీరే చూడొచ్చు. తొర్రూరు నుండి అన్నారం వెళ్లే రహదారిలో ఈ గోదాంను నిర్మించారు. ఈ గోదాం పై అధికారులకు, సిబ్బందికి ఎంత శ్రద్ధ ఉన్నదా అనేది తేటతెల్లమవుతుంది. ఇదే కాకుండా గోదాం లోపటి ప్రాంతంలో చెత్తాచెదారానికి నిప్పు అంటించి ఏదేక్షగా వదిలి వెళ్లారు. గాలి దుమారానికి అనుకోని ప్రమాదం ఏదైనా ఏర్పడితే లోపల ఉన్న లారీలకు రక్షణ ఏమిటని పాదచారులు కొందరు ప్రభుత్వ సొమ్ము అంటేనే ఇలా ఉంటుందని అనుకోవటం విశేషం. అధికారులు ఇప్పటికైనా గోదాము పై శ్రద్ధ కనబరిచి గోదాం చుట్టూ విద్యుత్ దీపాలు వెలిగే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.





# చెత్త చెదరంతో నిండిన పార్కుకు మోక్షం

- చెత్తతో నిండిన ప్రజాసాయి గార్డెన్స్ ఫేస్- 2
- మోక్షం కల్పించిన కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్







**మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ ఐదవ వార్డ్ పరిధి ప్రజాసాయి గార్డెన్స్ లోని ఫేస్- 2 లో ఉన్నా పేరుకే పార్క్ చూస్తే మొత్తం చెత్తచేదారంతో పాటు తుమ్మచెట్లతో నిడిపోయి బహింకరమైన వాతావరణంగా కనిపిస్తున్న స్థానిక ప్రజల సమస్యలు వర్ణానితం. వర్షాకాలం సమయంలో వర్షపునీటితో మురికి గుంటలుగా ఏర్పడి దోమలకు నిలయంగా మారడంతో కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు కాలనీ వాసులు కొంతమంది చెత్తని అక్కడ వేయడంతో డంపింగ్ యార్డ్ గా మారడంతో స్థానిక వాసులు అవస్థలు పడుతున్న విషయాన్ని గ్రహించిన స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ భర్త భాస్కర్ గౌడ్ మానవతా దృక్పథంతో స్థానిక ప్రజలకు తక్షణమే పార్క్ స్థలంలో ఉన్న చెత్తచెదారాన్ని బ్లేడ్ ట్రాక్టర్ తేపించి పార్క్ ప్లేస్ ని శుద్ధి చేయించడం జరిగింది. దీనికి కాలనీలోని స్థానిక ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం స్థానిక కాలనీవాసులు పార్క్ ప్లేస్ లో ఎలాంటి చెత్తాచెదారం వేయకుండా ఒక సూచిక బోర్డును ఏర్పటు చేయాలని కాలనీ వాసులు కొత్త భాస్కర్ గౌడ్ ను విన్నవించుకున్నారు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త భాస్కర్‌గౌడ్ పార్కు స్థలంలో సూచిక బోర్డు ను పెట్టిస్తానని అభయమిచ్చారు.

## సైకిల్ ర్యాలీకీ మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లికు ఆహ్వానం




**హైదారాబాద్, జులై6(పిసి డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ్ బల్దువ శనివారం సచివాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖా మాత్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 28వ తేదీన తెలంగాణ పేపర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నక్లెస్ రోడ్ లో నిర్వహించే సైకిల్ ర్యాలీలో పాల్గొనాల్సిందిగా వారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిథులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలను తొలగించాలి



**చిట్యాల, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలాన్ని మద్యం దుకాణాలకు మద్యపనానికి దుమపానానికి అడ్డగా మార్చారు అక్రమంగా డబ్బులు సంపాదించుకోవాలి అనే ఆలోచన తో స్థానికంగా ఉండే కొంత మంది విద్యార్థులను యూవకులను టార్గెట్ చేసుకొని దందా నడుపుతున్నారు విద్యార్థులు యూవకులు మద్యానికి బానిసలు అవుతున్నారు చిట్యాల మండలం లో మద్యం ఎరులై పారుతుంది ప్రజలు కూడా మద్యానికి బానిసలై పోయారు రెక్కల కష్టం చేసుకొని బతికే పేద వర్గాల ప్రజలు కుటుంబాలకు అన్యాయం జరుగుతుంది ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బ గాంధీ బాలికల జూనియర్ కళాశాల పక్కనే వెనుక బడిన తరగతుల బాలికల వసతి గృహం పక్కనే ఉన్న వైన్స్ మరియు సిండికెట్ షాపు అదేవిదంగా పరిమిషన్ లేకుండా నడిపిస్తున్న బెల్ట్ షపులను తక్షణమే తొలగించాలి అని ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ యెంత్రాంగం లో పని చేస్తున్న అధికారులకు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో vck విముక్తి చిరుతల పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాలా అనిల్ కుమార్ అదేవిదంగా vck విద్యార్థి నాయకులు మేకల పవన్ చెందు కిరణ్ సందీప్ వెంకటేష్ అజేయ్ రాకేష్ తరుణ్ చేరన్ హరీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో పంతులు ఉండడు...

- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**చిట్యాల, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని అంకుశాపురం ప్రాథమిక పాఠశాలలో గతంలో ఇద్దరు టీచర్స్ ఉండేది 61 మంది పిల్లలు ఉంటే 41 మందికి వచ్చిరు ప్రస్తుతం పదిమంది పిల్లలు మాత్రమే ఉన్నారు వీరికి ఇద్దరు టీచర్లను కేటాయించారు ఒక టీచర్ మాత్రమే జాయిన్ అయినాడు మరొక టీచర్ జాయిన్ కాలేదు ప్రస్తుతం ఈరోజు పిల్లలు మాత్రం బడిలో ఉన్నారు టీచర్ మాత్రం బడిలోలేడు కానీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ స్కూల్స్ బలోపేతం చేయాలని బడిబాట కార్యక్రమం నిర్వహించింది ప్రభుత్వం ఆశించిన ఫలితాలు మాత్రం ఉండడం లేదు పక్కనే ఉన్న సోమనపల్లి స్కూల్ పరిస్థితి అంతే గతంలో బడిలో ఉన్నటువంటి పిల్లలకు కూడా సరైన విద్య అందడం లేదు మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక స్కూల్లో పరిస్థితిని మండలాధికారి అయినటువంటి ఎంఈఓ తనిఖీ చేసిన దాఖలు ఏనాడు కనబడటంలేదు స్కూల్లో మౌలిక వసతులు కల్పించిన దాఖలు లేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలు చదివే విధంగా చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యం చేస్తున్న : ఎంఈఓను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ స్పందించాలని చెప్పేసి డిమాండ్ చేశారు.



# ‘మద్దతు’ మోసం




పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి) ప్రకటనలో మోడీ ప్రభుత్వం ఈ మారు కూడా రైతులకు ద్రోహమే చేసింది. పంట ఉత్పత్తికి రైతు చేసే మొత్తం వ్యయాన్ని లెక్కగట్టి (సి2), దానికి యాభై శాతం కలిపి ఎంఎస్పి నిర్ణయించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసింది. తాము అధికారంలోకొస్తే ఆ విధంగా ఎంఎస్పి ఇస్తామని పదేళ్ల క్రితం మోడీ హామీ ఇచ్చారు. కేంద్రంలో రెండు పర్యాయాలు ఫుల్ మెజార్టీతో ప్రభుత్వాలను నడిపించిన బిజెపి సర్కారు, ఒకటిన్నర రెట్ల ఎంఎస్పి హామీని తుంగలో తొక్కింది. అంతేకాదు, ఆ హామీని అమలు చేయలేమని సుప్రీంకోర్టుకు రాతపూర్వకంగా అఫిడవిట్ ఇచ్చింది. ఇంకోవైపు తాము ఒకటిన్నర రెట్ల ఎంఎస్పి ఇచ్చేశామని అబద్ధపు ప్రచారం లంకించుకోవడం బిజెపికే చెల్లింది. మూడవసారి మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో ఎన్డిఎ సంకీర్ణ సర్కారు ఏర్పడగా, ఇప్పుడు సైతం ప్రభుత్వం మనసు మారలేదనడానికి 2024-25లో 14 ఖరీఫ్ పంటలకు బుధవారం మోడీ కేబినెట్ ఆమోదించిన ఎంఎస్పిలను చూస్తే అర్థమవుతుంది. గతేడాది ధరల కంటే ఈ తడవ పెంచామని సర్కారు తప్పుడు ప్రచారం చేస్తుండగా, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం చూస్తే మోడీ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన ఎంఎస్పిల వలన ఖరీఫ్ రైతులు ఆర్థికంగా భారీగా నష్టపోనున్నారని తేటతెల్లమవుతోంది.వ్యవసాయ పంట ఉత్పత్తుల వ్యయాలు, ధరల కమిషన్ (సిఎసిపి) అంచనాల ప్రకారం క్వింటాలు సాధారణ రకం వరి ధాన్యం ఉత్పత్తికి రైతు చేసే వాస్తవ వ్యయం రూ.2 వేలకుపైమాటే. స్వామినాథన్ సిఫారసు ప్రకారం ఆ వ్యయానికి యాభై శాతం కలిపి ప్రభుత్వం ధర నిర్ణయించాలి. కానీ 2,300 మాత్రమే ప్రకటించింది. ప్రభుత్వ చర్య వలన రైతు క్వింటాలు ధాన్యానికి 700 కోల్పోతున్నాడు. మోడీ ప్రభుత్వ వాదన వేరేలా ఉంది. నిరుడు 2,183 ఇచ్చాం, ఈ సంవత్సరం 117 పెంచాం అని వాస్తవాలకు మసిపూసే యత్నం చేయడం దారుణం. ఒక్క వరి విషయంలోనే కాదు అన్ని పంటల ధరలూ ఇలాగే ఉన్నాయి. ప్రభుత్వం చేస్తున్న మరో వంచన సిఎసిపి వ్యయ అంచనాల్లో కొంత భాగాన్ని లెక్కలోకి తీసుకొని ఒకటిన్నర రెట్ల ఎంఎస్పి ఇచ్చేశామనడం. స్వామినాథన్ సూచించింది పంట పండించడానికి రైతు చేసే మొత్తం వ్యయం (సి2). కానీ మోడీ సర్కారు సి2ను కాకుండా కొంత భాగాన్నే లెక్కలోకి తీసుకొని దానిపై 50 శాతం అంటోంది. ఇది మోడీ సర్కారు అన్నదాతలను నిలువునా చేస్తున్న పెద్ద మోసం.పిఎం కిసాన్ కిస్తును విడుదల చేసే ఫైల్‌పై ప్రధానిగా మోడీ తొలి సంతకం చేస్తూ తమ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వమని గొప్పగా చెప్పారు. రైతులకు ఎంఎస్పి ఇచ్చే విషయంలో ఇచ్చిన వాగ్దానాన్ని పాతిపెట్టి రైతుల సంక్షేమం అనడం ఎంతమాత్రం నప్పదు. రైతులకు ఎంఎస్పి ఇవ్వకుండా వారి ఆదాయాలు రెట్టింపు చేస్తామనడం దగా. మోడీ గ్యారంటీ చెల్లనిచీటీనే! వ్యవసాయ ప్రధాన దేశంలో రైతులను సంక్షోభంలోకి నెట్టి, ఆత్మహత్యలు కొనసాగుతుండగా వికసిత భారత్ అనడం వంచనే. స్వామినాథన్ సిఫారసునులను అటకెక్కించి ఆయనకు భారతరత్న ఇవ్వడం గౌరవించడం కాబోదు. మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దులో 2020-21 ఏడాదిపాటు రైతులు వీరోచిత పోరాటం చారిత్రాత్మకమైనది. ఆ పోరాటం నుంచి పుట్టిందే ఎంఎస్పికి చట్టబద్ధ గ్యారంటీ డిమాండ్. మూడు చట్టాల రద్దు తర్వాత కూడా మోడీ ప్రభుత్వంలో మార్పు రాలేదు. ఢిల్లీకి అనుకొని ఉన్న యుపి, హర్యానా, రాజస్థాన్‌లలో మొన్నటి ఎన్నికల్లో బిజెపి ఓడింది రైతుల ఆగ్రహం వల్లనే. ఎంఎస్పి నిర్ణయంలో, వ్యవసాయ బడ్జెట్ రూపకల్పనలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం)తో మోడీ సర్కారు సంప్రదింపులు జరపలేదు. పంటల వ్యయాలపై కనీసం రాష్ట్రాలు ఇచ్చిన అంచనాలను, సిఎసిపి గణాంకాలను పట్టించుకోలేదు. ఇది మోడీ ప్రభుత్వ ఏకపక్ష, ఒంటెత్తు పోకడలకు పరాకాష్ట. మోడీ సర్కారు ఖరీఫ్‌నకు ప్రకటించిన ఎంఎస్పిలను వెనక్కితీసుకొని రైతుల ఆకాంక్షలకనుగుణంగా సరికొత్త ప్రతిపాదనలతో ముందుకు రావాలి. అందుకు మోడీ ప్రభుత్వంపై రైతాంగం ఒత్తిడి తేవాలి.

# జాతీయ రహదారిలో రోజుకో ప్రమాదం....!

- స్థానిక వ్యాపారస్తులకు తప్పిన పెను ప్రమాదం?

**తొర్రూరు ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన జాతీయ రహదారి ఇది. చెప్పుకోవటానికే జాతీయ రహదారి కానీ రోజుకో ప్రమాదం జరుగుతూ ప్రయాణికులకు ప్రమాదాల పుట్టినిల్లుగా మారింది. వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే వరకు ఏ పట్టణానికి కూడా బైపాస్ రోడ్లు లేకపోవడం ప్రధాన పట్టణాల మధ్యలో నుండి రహదారి వెళ్ళటం దీనికి తోడుగా ఇష్ట రాజ్యాంగ ఆటోలు ద్విచక్ర వాహనదారులు నడపడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భారీ వాహనాలకు ఎంతో అంతరాయం కలుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రధాన కూడలిలో ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్స్ ఉన్నప్పటికీ అవి షోకేస్ లో పెట్టిన బొమ్మ లాగానే మిగిలి ఉన్నాయి తప్ప సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా వాటిని రిపేరు చేయక వదిలివేయడంతో ప్రమాదాలకు తోరూర్ పట్టణం నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది అని పట్టణ వాసులు పేర్కొనటం విశేషం. తొర్రూర్ పట్టణంలో రహదారి వెడల్పు చేశారు. వర్షపు నీరు వెళ్లేందుకు రహదారికి ఇరువైపులా కాలువలుగా చేసి వదిలేశారు అవి లోతట్టుగా ఉండటంతో ద్విచక్రన వాహనదారులే కాకుండా భారీ వాహనాలు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయని పలుమార్లు ఈ విషయాన్ని స్థానిక మున్సిపల్ అధికారులకు తెలిపినప్పటికీ వారు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడుతున్నారు.ప్రస్తుతం తోరూర్‌లో మున్సిపల్ అధికారులు రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టిన అది పూర్తి అయ్యేది ఎప్పటి వరకు అనేది ఎవరు నువ్వు చెప్పలేని విధంగా పనులు చుక్కలు సాగుతున్నాయని రోడ్డు వెడల్పు కార్య క్రమంలో వ్యాపారస్తులు గృహాల యజమానులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. శుక్రవారం రాత్రి వరంగల్ నుండి ఖమ్మం వెళ్తున్న వడ్లను తీసుకు వెళ్తున్న ఒక లారీ తొర్రూరు పట్టణంలోని సిరి హాస్పిటల్ కి ఎదురుగా రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దిగి పడిపోయిందని స్థానికు లు అంటున్నారు. రాత్రి సమయం కావడంతో పక్కనుండి వెళ్తున్న ఒక కారును తప్పించబోయి వైపు కు రోడ్డు దిగి పడిపోయిన దాన్ని స్థానికులు పేర్కొంటున్నారు. ఇది రాత్రి సమయం కావడంతో ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారస్తులకు ఎవరికి కూడా ప్రమాదం జరగలేదని ఇదే ఉదయం సమయం అయితే పెను ప్రమాదానికి దారి తీసేదని అంటున్నారు స్థానికులు. ఇప్పటికైనా మున్సిపల్ అధికా రులు సైడ్ కాలువలపై పైపులు వేసి వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని కోరుతున్నారు.



## మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ కె వెంకటనారాయణ





**పరకాల, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 3 వ తేదీన మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పరకాల మండల ప్రత్యేక అధికారి గా జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ ని నియమించగా వారు ఈ రోజు విధినిర్వహణలో చేరి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి శాలువా బోకే తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏలాంటి సమస్యలు రాకుండా అధికారులు మరియు మాజీ ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుంటామని అన్నారు.అనంతరం వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మరియు కార్యాలయ సిబ్బంది ఈజియస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ఇందిర, కార్యాలయ పర్యవేక్షకులు శైలశ్రీ, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు సుమలత పంచాయతీ కార్యదర్శులు రిజ్వానా సుమలత ప్రియాంక మసూద్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఓపెన్, అండర్- 13 చేస్ టోర్నమెంట్- 2024చేస్ టోర్నమెంట్




**కరీంనగర్, టౌన్ జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలో లక్ష్మి నరసింహ కన్వెన్షన్ వరంగల్ రోడ్డు అల్గునూర్, కరీంనగర్ జిల్లాలో జూలై 07 ఆదివారం నాడు జీనీయస్ చేస్ అకాడమి తరపున చేస్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది, టోర్నమెంట్ విజేత కు డెబ్బై ఐదు వేల రూపాయలు బహుమతిగా నిర్ణహించబడిందని టోర్నమెంట్ డైరెక్టర్ అనూప్ కంకటీ తెలిపారు.

## ఆర్పని విద్యుత్ లైట్లు



**కరీంనగర్, టౌన్ జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మున్సిపాలిటీ మార్గం నుండి వేంకటేశ్వర దేవాలయం వెళ్ళే దారి లో ఉదయం 11గంటలు దాటిన విద్యుత్ లైట్లు వెలుగుతూనే వున్నాయి, కాబట్టి అధికారులు స్పందించి సరైన సమయానికి విద్యుత్ లైట్లు ఆర్పి వేయలని స్థానికులు చెబుతున్నారు.

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యను కలిసిన కార్పొరేటర్లు

**హనుమకొండ ప్రతినిధి, జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలుగా పోటీ చేసి, ఘన విజయాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని, శనివారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను, 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, కార్పొరేటర్లు, నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

